మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manantionalistvoice.com epaper.manantionalistvoice.com
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 186 | 03 బుధవారం, జూన్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




# రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

**తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు**

**రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది**

**తామంతా నూరుశాతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం**

**ధాన్యం సేకరణ వైఫల్యం మమ్మాటికీ బిజెపిదే**

**మీడియతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం,జూన్2నేషనలిస్ట్ వాయిస్**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని వ్యాఖ్యానించారు. రైతు వ్యతిరేక పార్టీ భాజపానే. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా చూపించాం. జిల్లా పరిషత్ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు.

# కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

**ఆయనతో పాటు మరో పదిమంది మంత్రులకు అవకాశం**

**లోక్‌భవన్‌లో సాయంత్రం 4గంటలకు ప్రమాణ కార్యక్రమం**

**రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు**

**బెంగళూరు,జూన్2నేషనలిస్ట్ వాయిస్**



కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ 3న బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు మరో 10 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో డీకే శివకుమార్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారంనాడు చర్చలు జరిపిన అనంతరం తొలివిడత క్యాబినెట్ కూర్పునకు సంబంధించిన కసరత్తు పూర్తయినట్టు చెబుతున్నారు. కొద్ది రోజుల వ్యవధిలోనే మంత్రివర్గ విస్తరణ కూడా ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. బెంగళూరులోని లోక్ భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది.

# జనసేన పుట్టిందే తెలంగాణలో

**అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది**

**ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు**

**తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చకున్నా**

**తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం**

**తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు**

**తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే**

**తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం**

**ఎవరి తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు**

**మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,జూన్2నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

**హైదరాబాద్, జూన్ 2నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిఫికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. మిగతా 2లో

# ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

**రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు**

**న్యూఢిల్లీ,జూన్2నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 'ఎక్స్'వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది.

# బెంగాల్‌లో ట్రీట్మెంట్ అందడం లేదు

**అభిషేక్ బెనర్జీని హైదరాబాద్‌కు తరలిస్తాం**

**మాజీ సీఎం మమతా బెనర్జీ వెల్లడి**

**సోనార్‌పూర్, జూన్ 2నేషనలిస్ట్ వాయిస్**



పశ్చిమ బెంగాల్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీపై దక్షిణ 24 పరగణా జిల్లాలోని సోనార్‌పూర్‌లో శనివారం జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత తృణమూల్ కాంగ్రెస్, బీజేపీల మధ్య పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పలు ప్రతిపక్ష పార్టీల నేతలు సైతం అభిషేక్ బెనర్జీపై దాడిని తీవ్రంగా ఖండించారు. మమతా బెనర్జీ మేనల్లుడు, ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎన్నికల అనంతరం జరిగిన హింసతో ప్రభావితమైన కుటుంబాలను పరామర్శించడానికి సోనార్‌పూర్‌లో వెళ్లారు. ఈ సమయంలో ఆయన కాన్వాయ్‌పై, ఇటుకలు, రాళ్లు, గుడ్లు విసిరారని ఆరోపణలు వచ్చాయి.

# నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

**నీ అయ్య జాగీర్ కాదు మిస్టర్ పవన్**

**తెలంగాణపై అక్కసు వెళ్లగక్కడమే తెలుసు**

**పవన్ మీడియా వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం**

**హైదరాబాద్,జూన్2నేషనలిస్ట్ వాయిస్**



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. నీ అయ్యా జాగీరు కాదంటూ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ వేదికగా స్పందించారు. మిస్టర్ పవన్ కళ్యాణ్.. ఇది మా అయ్య జాగీరే అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ ఇక్కడికి వచ్చి పీకేదేంటని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్ అని అభివర్ణించారు. తన దగ్గర డబ్బులు ఉంటే తాను కూడా పవన్‌తో ఒక క్యారెక్టర్ చేయిస్తానన్నారు. తెలంగాణపై పవన్ కళ్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారంటూ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్ అని తెలిపారు. గద్దర్‌కు కారు కొనిచ్చా అని చెప్పినందుకు ముందు క్షమాపణ చెప్పాలంటూ పవన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# కవిత పార్సిల్ రాజకీయం


**-మీకు ముఖ్యమంత్రి పదవి ఎందుకు కవిత?**

**-విగ్రహాలు కూల్చడానికి కుర్చీ కావాలా?**

**-ప్రాంతాల మధ్య విద్వేషాలు రగల్చడానికా?**

**-కవితకు బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్**

**అమరావతి, జూన్ 2నేషనలిస్ట్ వాయిస్**



కవిత చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విగ్రహాలు కూల్చడానికి, ప్రాంతాల మధ్య విద్వేషాలు రగల్చడానికి మీకు ముఖ్యమంత్రి పదవి కావాలా కవిత గారు? అంటూ ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కావాలంటే మీకు 'జింఖానా గ్రౌండ్' అంత విశాలమైన హృదయం ఉండాలి; అంతే తప్ప చంచల్‌గూడ జైలు అంత చిన్న మనసు ఉండకూడదు అంటూ గతంలో ఆమె జైలుకు వెళ్లిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ పరోక్షంగా సంచలన సెటైర్లు వేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండాలనుకునే వారు సమాజాన్ని జోడించేలా మాట్లాడాలి కానీ, ఇలా విగ్రహాలు పగులగొడతామంటూ విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని హితవు పలికారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్

**- ఒక కొత్త స్టెయిన్ వేగంగా వ్యాప్తి - అప్రమత్తమైన భారత ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,జూన్2నేషనలిస్ట్ వాయిస్**

కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది.

# తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

**ఆర్ అండ్ బిలో 222 ఖాళీ ఇంజనీర్ల భర్తీ**

**నోటిఫికేషన్ ఇచ్చిన టిజి పబ్లిక్ సర్వీస్ కమిషన్**

**హైదరాబాద్:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారనుంది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

# అమరుల త్యాగాల వల్లే తెలంగాణ సాధ్యం - సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 2.**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో మంగళవారం స్థానిక సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన శుభదినం, కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం,అమరుల ఆశయాలకు అక్షరరూపం తెలంగాణ,సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా సమానత్వం,సామాజిక న్యాయం రెండు రెక్కలుగా ప్రజాపాలనలో తెలంగాణ ప్రగతి శిఖరాల వైపు సాగిపోతూ దేశానికే దిక్సూచిగా నిలుస్తోన్న శుభ సందర్భంగా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కార్యదర్శి సరిత,ఉప సర్పంచ్ చుంచు మమతా, వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనిషా,బాధవత్ లల్యా నాయక్,గుగులోత్ భద్రు నాయక్,బానోత్ సరిత,సపవత్ అనిత, స్కూల్ చైర్మన్ గుగులోత్ స్వరూప మహేష్,స్కూల్ హెచ్ఎం మాలోత్ శంకర్,స్టాప్,అంగన్వాడి టీచర్ గంగవత్ పద్మ,ఆశ వర్కర్ చుంచు సుగుణ,మాజీ ఎంపీటీసీ గంగావత్ గోపాల్ నాయక్,కొత్తపల్లి సీతారాములు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,నాయకులు



మంగీలాల్,భిక్కు, వీరన్న,వెంకన్న, బాలకృష్ణ,సంతోష్, హరీష్,గోపి, ఉప్పలయ్య,వల్మా,గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గుతండ జిపిలో వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 2.**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గుతండా గ్రామపంచాయతీ ఆవరణలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి,వార్డ్ సభ్యులు సావిత్రి,యాకేష్,రూపేష్, పావని,స్వాతి,దుర్గారావు,లలిత,కవిత,రాఘవేంద్ర రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామ యువత,అంగన్వాడి టీచర్లు, వర్కర్లు ఆశా కార్యకర్తలు 108 సిబ్బంది గ్రామ మహిళా సంఘ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పెబ్బేరు పట్టణంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**పెబ్బేరు జూన్02 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెబ్బేరు మండలంలో మరియు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి,జాతీయ నాయకుల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరామిరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్ గౌడ్, మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి మరియు ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి చిరునామాగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శంకరపట్నం, జూన్ 2 ( నేషనలిస్ట్ వాయిస్) :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కే. సురేఖ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దేశభక్తి, రాష్ట్రాభిమానాన్ని చాటిచెప్పేలా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.




## బయ్యారం జీపీ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 2.**

బయ్యారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూడ ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ దీపిక,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,వార్డు సభ్యులు, పెద్దినేని శాంత, బట్టు ఉమాదేవి,బానోత్ సునీత,శీలం సరోజన,ములుకురి వీరారెడ్డి,కిసాన్ జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటరశ్వరరావు,కొండ్రేడ్డి సోమిరెడ్డి, తగిర సత్యనార్యాయణ రెడ్డి,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,మండా రేణుక,నందిపాటి బవాణి,ఆకునూరి సూర్యనారాయణ,రామగిరి వెంకటేశ్వర్లు,లింగయ్య,బీరెడ్డి శ్రీనివాస్, మాడే బాబు,పులి మల్లయ్య,నద్దునురి లింగయ్య,నిమ్మల సోమిరెడ్డి,బీమనపల్లి యాదగిరి, కంకటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 2.**

బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాతా గణేష్ పిలుపు మేరకు బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకం,తెలంగాణ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,త్యాగాలు,పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రత్యేకత, సంస్కృతి,ఆత్మగౌరవాన్ని కాపాడు కోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉప్పలపాడులో అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 2.**

బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ పానుగోతు వెంకన్న నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏళ్లకుఏళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న కవులు,కళాకారులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఉద్యోగులు,మేధావులు,జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలకు సర్పంచ్ వెంకన్న అభినందనలు తెలిపారు. అన్ని రంగాల్లో ఉప్పలపాడు గ్రామపంచాయతీని ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో ముందుకు వెళ్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడి మమత,గాడిదల కేతమళ్ళు,కోడి చిన్న వీరన్న,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు,మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జూన్ 2.**

బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దీపిక,తాహసిల్దార్ కార్యాలయంలో నాగరాజు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.విజయ్ కుమార్,పోలీస్ స్టేషన్ లో సీఐ రవీందర్,ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ రవి కిరణ్, యునాని వైద్యాశాలలో డా.శంకర్, సోసైటీ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం మండల ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సునీల్,ఆర్ఐ సందీప్, ఉపేందర్,వెంకన్న, గౌస్ పాషా,ప్రసాద్,చిరంజీవి, ప్రభాకర్,వివిధ పార్టీల నాయకులు,ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ కోటి రత్నాలవీణ

దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని నేషనలిస్ట్ వాయిస్ ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. “పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది” అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు.

## దేవాంగ విద్యా కమిటీ ప్రతిభ పురస్కారాల విజేతలకు పుచ్చల నాగేశ్ అభినందనలు - ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపు

**నిజామాబాద్ జూన్ 02 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా దేవాంగ విద్యా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 23వ ప్రతిభ పురస్కారాల గ్రహీతలకు, కమిటీ సభ్యులకు తెలంగాణ న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ పుచ్చల నాగేశ్ ఒక ప్రకటనలో ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పురస్కారాలలో నిజామాబాద్ జిల్లా జాక్రాన్‌పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన రేగుళ్ల ప్రణవి (తండ్రి నరేష్) ప్రథమ బహుమతి సాధించగా, మేడం శాలిని (తండ్రి శ్రీనివాస్) ద్వితీయ బహుమతి సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత 23 సంవత్సరాలుగా దేవాంగ విద్యా కమిటీ నిరంతరాయంగా ప్రతిభ పురస్కారాలు అందిస్తూ పిల్లల్లో విద్యా చైతన్యం తీసుకురావడం ఎంతో గర్వించదగిన విషయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పుచ్చల నాగేశ్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక ముఖ్యమైన సూచన చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను భారీ ఖర్చులతో కూడిన ప్రైవేట్ స్కూళ్లకు పంపకుండా, ప్రభుత్వ పాఠశాలల్లోనే అడ్మిషన్లు చేయించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ఫీజుల రూపంలో కట్టే వేలాది రూపాయల ఖర్చులను పొదుపు చేసి, పిల్లల పేరు మీద బ్యాంకులో జీరో బ్యాలెన్స్ ఖాతా తెరిచి అందులో జమ చేయాలని సూచించారు. ఆ డబ్బును మధ్యలో ముట్టకుండా అలాగే ఉంచితే, భవిష్యత్తులో వారి ఉన్నత చదువులకు ఎంతో అండగా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల తల్లిదండ్రులకు నయాపైసా ఖర్చు లేకుండా, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపయోగపడేలా 24 రకాల వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ ఎంపికల్లో (జాబ్ సెలెక్షన్) మొదటి ప్రాధాన్యత లేదా అవకాశం ఉంటుందని, ప్రైవేట్ పాఠశాలల వారికి రెండవ ప్రాధాన్యతగా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఇటువంటి విద్యా చైతన్య కార్యక్రమాలకు రానున్న రోజుల్లో తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని పుచ్చల నాగేశ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాపాలన

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు-ప్రగతి మైదానంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**భద్రాద్రి కొత్తగూడెం,జూన్2(నేషనలిస్ట్ వాయిస్):**

ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి తుమ్మల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' పేరిట ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని వివరించారు. గ్రామ వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వేగవంతంగా పరిష్కరించడం ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ 99 రోజుల కాలంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ప్రభుత్వ సేవల సరళీకరణ ఉపాధి అవకాశాల కల్పన మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లుగా పేర్కొన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో వివిధ అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక స్టాళ్లు ఎగ్జిబిషన్లు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లినట్లుగా చెప్పారు. పది వారాల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మరింత వేగం తీసుకువచ్చినట్లుగా తెలిపారు. తద్వారా ప్రజాకేంద్రిత పాలనను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నట్లుగా చెప్పారు.రైతును రాజును చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేయడంతో పాటు రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.12,000 చొప్పున ఇప్పటివరకు జిల్లాలో 2 లక్షల 7 వేల మూడు 391 మంది రైతుల ఖాతాల్లో ఒక వెయ్యి 44 కోట్ల 39 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఒక లక్ష 5 వేల 871 మంది రైతులకు రైతు బీమా మంజూరు చేయగా అందులో ఒక వెయ్యి తొమ్మిది వందల ఇరవై నాలుగు మంది రైతు కుటుంబాలకు రూ.96 కోట్ల 20 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లుగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఆయిల్ ఫామ్, కోకో సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలో మన జిల్లా ఉందన్నారు. జిల్లాలో 88 వేల 438 ఎకరాలలో ఆయిల్ ఫామ్, 657 ఎకరాలలో అంతర్ పంటగా కో కో సాగులో ఉందని తెలిపారు. బిందు సేద్య పథకం కింద ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ ఇతర రైతులకు 90 శాతం, ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80 శాతం సేద్య పరికరాలపై ఇప్పటి వరకు 51 వేల 226 ఎకరాలకు రాయితీని అందించినట్లుగా వివరించారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి అయినట్లుగా చెప్పారు. 3 పంప్ హౌసులు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధాన కాలువ నుండి ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల చేసినట్లుగా తెలిపారు. ఉప ప్రధాన కాలువ పనుల టెండర్లు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించబడిందన్నారు. సీతమ్మ సాగర్ బహుళార్ధక సాధక ప్రాజెక్ట్ కొరకు 3123 ఎకరములు భూ సేకరణ పూర్తి అయిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 875 కోట్ల రూపాయలతో 127 రహదారుల పనులు చేపట్టగా అందులో 48 పనులు పూర్తికాగా 79 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. రవాణా సౌకర్యాల విస్తరణ లక్ష్యంగా పాండురంగాపురం-సారపాక రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. అలాగే కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం ఆమోదం పొందేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతూ జిల్లాకు మెరుగైన వైమానిక అనుసంధానం కల్పించేందుకు కృషి కొనసాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్య అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లుగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు ఉద్యోగులు సిబ్బంది ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**



రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి మంచిర్యాల పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య లతో కలిసి హాజరై హాజరై, పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి సందేశాన్ని అందించారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తుందని, రైతులు, మహిళల సంక్షేమాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య, వైద్య రంగాల బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యం కొరకు సకల సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మంజూరైన మోటారు సైకిళ్ళు, ల్యాప్ టాప్ లు, వీల్ చైర్లు ఇతరత్ర అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్
- డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ

**వాజేడు (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )జూన్ 2**


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారుఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన పార్టీగా చరిత్రలో నిలిచిందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం మరింత పురోగతి సాధించేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల సర్పంచులు మరియు వార్డు మెంబర్లు ఉపసర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రామ, వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో డివిజన్, వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సభల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో డివిజన్, వార్డులలో నిర్వహించనున్న సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని, పర్యావరణ పరిరక్షణపై చర్చించాలని, యాసంగి వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలు వేగవంతం చేయాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందిం చేందుకు ప్రణాళిక రూపొం దించాలని తెలిపారు. సభలలో మహిళల రక్షణ, మాదకద్రవ్యాల నివారణ, రహ దారి భద్రతపై వివరిం చాలని తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాలలో పారిశు ధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అను గుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందా లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయం తో చర్యలు తీసుకుంటామని, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రతి రోజు పారిశుద్ధ్య పనుల నిర్వహణపై పర్యవేక్షించడం జరుగు తుందని తెలిపారు. 4 రోజుల పాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామసభలు, డివిజన్, వార్డు సభలు అధికారుల సమన్వయంతో నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, ముఖ్య ప్రణాళిక శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా సింగరేణి

## -సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు-సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు







**భద్రాద్రి కొత్తగూడెం,జూన్2(నేషనలిస్ట్ వాయిస్):**

సుమారు 137 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తోందని అంతేకాకుండా బొగ్గు ఉత్పత్తి ద్వారా విద్యుత్ రంగానికి నిరంతర ఇంధనాన్ని అందిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సింగరేణి ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలోని మొత్తం బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి దాదాపు 7.5 శాతం వాటాను కలిగి ఉందని చెప్పారు. సింగరేణి ఇప్పుడు కేవలం బొగ్గు సంస్థగానే కాకుండా బహుముఖ రంగాలలో అభివృద్ధి చెందుతున్న ఆధునిక శక్తి సంస్థగా రూపాంతరం చెందుతుందన్నారు. సంప్రదాయ బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి సౌరశక్తి పవనశక్తి అరుదైన ఖనిజాల అన్వేషణ వంటి రంగాలలో కూడా అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సింగరేణి 500 మెగావాట్లకు పైగా సౌరశక్తి ప్రాజెక్టులను ప్రణాళికలో ఉంచగా ఇప్పటికే గణనీయమైన సామర్థ్యాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని వివరించారు. అదేవిధంగా రాజస్థాన్లో 1.5 గిగావాట్ల భారీ సౌర పార్కు ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకోవడం సంస్థ భవిష్యత్తు దిశను సూచిస్తోందని చెప్పారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింగరేణి పునరుత్పాదక శక్తి రంగంలో మరింత విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. 2047 నాటికి 25 మెగావాట్ల పునరుత్పాదక శక్తి ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం సంస్థ దూరదృష్టికి నిదర్శనం అన్నారు. అదే విధంగా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి స్థిరత్వాన్ని కొనసాగించేందుకు కొత్త గనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు తొమ్మిది కొత్త బొగ్గు గని ప్రాజెక్టులను ప్రతిపాదించి అవసరమైన అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపిందని చెప్పారు. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే అనుమతులు లభించాయని వివరించారు. ఇటీవల రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి లభించడం సింగరేణి చరిత్రలో మరో ముఖ్యమైన ఘట్టం అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగనుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్ లో కూడా ఉత్పత్తి ప్రారంభించడం విశేషం అన్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాలలో కూడా తన కార్యకలాపాలను విస్తరించడం ద్వారా సంస్థ జాతీయ స్థాయిలో మరింత బలోపేతమవుతోందని తెలిపారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు మరోసారి ఘన నివాళులు అర్పిస్తూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని సింగరేణి సంస్థ మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం తిరుమలరావు, సింగరేణి జిఎం పర్సనల్ కవిత నాయుడుతో పాటు పలు డిపార్ట్మెంట్లకు చెందిన జిఎంలు ఇతర శాఖల అధికారులు ఉద్యోగులు కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ నివాసాన్ని సందర్శించిన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

**మందమర్రి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**

అధికారక పర్యటనలో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు విచ్చేసిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ తన తిరుగు ప్రయాణంలో పట్టణంలో నివాసం ఉండే తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన జిల్లా అధ్యక్షుడు, పాత్రికేయుడు గరిగే సుమన్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సుమన్ - భూమిక దంపతులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు, పలువురు, పలు సంఘాల నాయకులు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సుమన్ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య, మత్స్య శాఖ వరంగల్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, ముదిరాజ్ మహాసభ ఎన్నారై విభాగం రాష్ట్ర కన్వీనర్ సానబోయిన రాజ్ కుమార్, మహాసభ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య, పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.





# అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## -త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఆర్డీవో జయచంద్రారెడ్డి-తెలంగాణ సాధన స్ఫూర్తిని స్మరించుకుంటూ అమరులకు ఘన నివాళులు-రైతులకు, మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

**తూప్రాన్, జూన్ 2 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తూప్రాన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయాల సముదాయ భవనాన్ని తెలంగాణ సంస్కృతి, గౌరవం, స్వాభిమానం, ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూప్రాన్ డివిజన్ రెవెన్యూ అధికారి (ఆర్డీవో) జయచంద్రారెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ మహనీయుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన స్ఫూర్తిని స్మరించుకుంటూ జరుపుకుంటున్న ఈ వేడుకల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగాల్లో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్న ఆయన, తూప్రాన్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఒక ఆర్టీసీ బస్సును కొనుగోలు చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు అద్దెకు ఇస్తే నెలకు సుమారు రూ.69 వేల వరకు ఆదాయం లభిస్తుందని వివరించారు.





ఈ తరహా కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.దవ్యవసాయ రంగంపై మాట్లాడుతూ, ఈ ఏడాది సమృద్ధిగా సాగునీరు అందుబాటులో ఉండటంతో రైతులు అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేశారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తోందని, కొనుగోలు చేసిన వడ్లను గోదాముల్లో భద్రపరుస్తున్నామని చెప్పారు. వెంకటరత్నాపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రంలో వంద శాతం ధాన్యం కొనుగోలు పూర్తవడంతో ఆ కేంద్రాన్ని మూసివేసినట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలో రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి యాంజాల కీర్తన విఠల్రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కళాకారులు, రైతులు, మహిళలు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసి అమరులైన వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతమైందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని, రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఆమె, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. "జోహార్ తెలంగాణ అమరవీరులకు" అంటూ సభికులతో కలిసి నినదించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని చాటిచెబుతూ తూప్రాన్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, భావోద్వేగ పూరిత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంపూర్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్రెడ్డి, ఉప తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో సతీష్, ఏఈ మధు, ఆర్ఐ ప్రేమ్కుమార్, నాగరాజు, నవీన్, నర్సింలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు యాంజాల విఠల్రెడ్డి, పురం రవి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బహుజన్ కుమార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ఏర్పాటులో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ముఖ్యమంత్రి బహన్ కుమారి మాయావతి అధ్యక్షతన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భాగంగా పార్లమెంట్, రాజ్యసభలలో 21 మంది పార్లమెంట్ సభ్యులు, 18మంది రాజ్యసభ సభ్యులు తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చారన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే పరిపాలన సౌలభ్యం ప్రజాభివృద్ధి సాధ్యమని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. రాజ్యాంగాన్ని తన మేనిఫెస్టో గా మలుచుకున్న బహుజన్ సమాజ్ పార్టీతోనే తెలంగాణ బహుజనుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజానీకానికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ళ మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు బండారు రాజ్ కుమార్, చెన్నూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ అధికారిణిగా వాసంతి

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్2(నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి (డీఈవో)గాడి.వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతిని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి)శంభు ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ అంకిత్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా కలెక్టర్ కి మొక్కను అందజేశారు.జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని డి.వాసంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మోడల్ ప్రవేశల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి 6గురు విద్యార్థులు ఎంపిక

**మందమర్రి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**




పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పిఎంశ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 6గురు విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి, మోడల్ పాఠశాలలో సీట్లు కైవసం చేసుకున్నారు. మోడల్ పాఠశాలలో 6 నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా, నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఎంతో శ్రమకోర్చి, కష్టపడి సీట్లు సంపాదించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి మాట్లాడుతూ, ఈ విజయానికి అహర్నిశలు తోడ్పాటు అందించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో వేల రూపాయలు వెచ్చించి, విద్యార్థులకు చదువుపించడంతో పాటు మోడల్ పాఠశాలలో సీట్లు సంపాదించడం కోసం ప్రైవేట్ సెంటర్ లను ఆశ్రయించి, ధనాన్ని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై విద్యార్థుల తల్లిదండ్రులు ధారపోస్తున్నారని, కానీ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, విద్యను అందించడుతో పాఠశాలకు చెందిన 6 గురు విద్యార్థులు మోడల్ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు, వారికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస వారి, ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనక రవి, రమ్య, మంజుల తదితర పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వరాష్ట్రంలో ఎంతో అభివృద్ధి సాధించిన సింగరేణి

## ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**





తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిందని, స్వరాష్ట్రంలో సింగరేణి ఎంతో అభివృద్ధి సాధించిందని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని సింగరేణి ఆధ్వర్యంలో మంగళవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని రామాలయం చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణాపూర్ సూపర్ బజార్ సెంటర్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. తదనంతరం మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను ప్రారంభించారు. ఏరియా జిఎం కార్యాలయంలో జాతీయ జెండాను అవిష్కరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మె లో పాల్గొని, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సింగరేణి అభివృద్ధికి, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక వైభవానికి, వీరత్వానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో చీకట్లను చీల్చి, వెలుగులు నింపడంలో తెలంగాణ కామధేనువు సింగరేణి సంస్థ, ఉద్యోగుల శ్రమను వెలకట్టలేనిదని కొనియాడారు. ఇదే సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయంత్రం సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు, ఆటపాటలు వీక్షకులను విశేషంగా అలరించాయి. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధాన చేశారు. అదేవిధంగా సింగరేణి ఏరియా ఉత్తమ ఉద్యోగులను సైతం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం జిఎల్ ప్రసాద్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, కేకే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ, డిజిఎం పర్సనల్ అశోక్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్, ఏఐటియుసి రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ ఆలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవో ఆధ్వర్యంలో 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిషరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్దించడంలో తొలి, మలి దశ ఉద్యమంలో అమరులైన అనేకమంది విద్యార్థులు, ఉద్యమకారుల ఆత్మలకు శాంతి చేకూరాలని అన్నారు. ఎందరో మహానుభావులు, అమర వీరుల త్యాగాలు, ఉద్యమస్ఫూర్తి ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ఆకాంక్షించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్క ఉద్యోగి పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూసఫ్, రోశయ్య, సంజీవ్ లు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఇతర ప్రభుత్వ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఎఇఇ వీరేశ్ లతో కలిసి ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హానికారక ప్రభావం కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టాలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలు పాటించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం

## -అవినీతి, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు సేవలు అందిస్తాం-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):**





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితమని, రాష్ట్ర సాధన కోసం ఎందరో చేసిన త్యాగాలు, పోరాటాలు, అంకిత భావం ఎప్పటికీ మరువలేనివని రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మంగళవారం రామ గుండం పోలీస్ కమిషనరేట్లో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, ముం దుగా కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు, కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అందరికీ గర్వకారణమైన రోజు అని అన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటూ, రాష్ట్ర సాధన వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో రాష్ట్రం ముందడుగు వేసిందని వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు సామాజిక సామరస్యం, శాంతిభద్రతలు సైతం బలోపేతమయ్యాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, కష్టపడి పనిచేసినప్పుడే రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు, అధికారులు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు శాఖ గత మూడు దశాబ్దాలుగా ఎంతో అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ఒకప్పుడు సమస్యాత్మక ప్రాంతాలుగా భావించిన అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొన్నదన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా పగలు, రాత్రి స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఇది పోలీసు శాఖ నిరంతర కృషి ఫలితమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. అవినీతి, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం 24 గంటలు అందుబాటులో ఉంటూ, సేవలందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సేవా పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్,మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, వివిధ విభాగాల అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## దాతర్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ

**తూప్రాన్, జూన్ 2 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని తూప్రాన్ మండలం లోని దాతర్‌పల్లి గ్రామంలో మంగళ వారం ఘనంగా వేడుకలు నిర్వ హించారు. గ్రామ పంచాయతీ కార్యా లయం ఆవరణలో సర్పంచ్ జయ రాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలం గాణ అమరవీరుల త్యాగాలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయరాములు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల ఉద్యమాలు, త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా తెలం గాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొ న్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రత్యేకత, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.వేడుకల్లో భాగంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేసి, రాష్ట్ర ప్రగతి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పెద్ద ముబారక్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా కొనసాగుతున్నాయి : వి. సురేష్

**సిర్గాపూర్ మండలం (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్), జూన్ 2:**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పెద్ద ముబారక్ పూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులు సక్రమంగా కొనసాగుతున్నాయని గ్రామానికి చెందిన వి. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన పలు పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పేద మరియు కూలీ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, దీనివల్ల వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతోందని అన్నారు.గ్రామంలో చెక్‌డ్యాంల నిర్మాణం, మట్టి పనులు, కాలువల శుభ్రత, మొక్కల సంరక్షణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పనులు కల్పిస్తూ, పారదర్శకంగా పనులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ ప్రజలు కూడా ఈ పనుల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని వి. సురేష్ కోరారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేషనలిస్ట్ వాయిస్):





గోదాముల వద్ద వేచి ఉన్న లారీల నుంచి ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం, రామారావుపేట లోగల సుముఖ గోదామును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడి లారీలలో వేచి చూస్తున్న ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని గోదాం నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని, రోజుకి కనీసం 50 లారీల నుంచి ధాన్యం దిగుమతి చేయాలని తెలిపారు. ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను సమకూర్చడం జరిగిందని, ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) జూన్ 2





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రభుత్వ విప్ కి ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆయన పోలీసుల చేత గౌరవ వందనం స్వీక రించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రజల నుద్దే శించి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యా గాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేసుకుని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఆయన గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన ప్రజాపాలనను అందిస్తూ, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుక సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతూ, తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాల సభ్యులను ఆయన ఘనంగా సన్మానించారు. అంతకుముందు అమరవీరుల స్థూపం వద్ద, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు మరియు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రా సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ స్వర్ణలతపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీకి వినతిపత్రం...

మిర్యాలగూడ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి

జూన్ 2.

ఏరియా హాస్పిటల్ లో 30 సంవత్సరాల నుండి శానిటైజర్ వర్కర్లుగా గా పనిచేస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న స్వర్ణలతపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి అంబేద్కర్ మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే వారి విగ్రహాల ప్రతిష్ట సందర్భముగా వారి ఇరువురికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గత 30 సంవత్సరాల నుండి పని చేస్తున్నటువంటి వర్కర్లను నరస స్వర్ణలత ఇబ్బందులకు గురిచేస్తుంది ఆమె మీద పై అధికారులకు ప్రజాప్రతినిధులకు గతంలో ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.అట్టి విషయాన్ని తెలుసుకున్న నర్సు స్వర్ణలత నాపై అధికారులకు ఫిర్యాదు చేస్తారా పేపర్ల రావడం వల్ల మిమ్మల్ని అందరిని వదిలిపెట్టనని వర్కర్లని ఇబ్బందులు గురి చేస్తుందని తెలిపారు. మీరు నా మీద పై అధికారులకు ఫిర్యాదు చేస్తారని బెదిరించారు. ఐదు ఆరు రోజులలో కొంతమంది ఇక్కడ నుండి ట్రాన్స్ఫర్ అయ్యి వెళ్ళిపోతున్నారు వాళ్లు వెళ్లిపోయిన తర్వాత మిమ్మల్ని అందరిని నేను కాబట్టి ఆడుకుంటానని మీరు సెలవులు ఆఫ్ల అడిగితే ఇచ్చే పరిస్థితి లేదని వర్కలని బెదిరించిందన్నారు. రెండు రోజుల క్రితం నాలుగు వర్కర్లు పోయి మాకు ఆఫ్ సెలవులు కావాలని మేడం అని అడిగితే నా మీద మీరు కాంక్రీట్ చేసినారు మీకు ఆఫ్ సెలవులు ఇచ్చే పరిస్థితి లేదని మీ దిక్కున చోట చెప్పుకోండి అని అన్నారు. నర్సుగా పనిచేయవలసిన స్వర్ణలత ఆమె ఎందుకు ఈ వర్కర్ల మీద ఇంత కక్ష కట్టిందో ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ చాలీచాలని జీతాలు గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తుంటే గత ఆరు నెలల నుండి స్వర్ణలత వాళ్ళని ఇబ్బందులు గురిచేస్తుంది గత నాలుగు నెలల క్రితం నాగయ్య సూపర్వైజర్ గా ఆమె టార్చర్ తట్టుకోలేక సెలవులు పెట్టి వెళ్లిపోయారని తెలిపారు. అతని స్థానంలో నాగరాజును నియమించినది



నాగరాజు స్వర్ణలత మేడంకి వర్కర్ల మీద లేనిపోని చాడీలు చెప్పడంతో నర్స్ స్వర్ణలత వర్కర్ల మీద కక్ష కట్టి వారిని ఇబ్బందులు పెడుతున్నది నాగరాజు స్వర్ణలత ఇరువురు కలిసి రెండు నెలల క్రితం వాళ్లకి సంబంధించిన వాళ్లను వర్కర్లు పెట్టుకుని పాత వర్కర్లను నాగరాజు ఇబ్బందులకు గురి చేశారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా ఆరోజు వర్కర్ల జీతాలను కట్ చేస్తున్న నారు ఇట్టి విషయాన్ని ఇరువురు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి పోయి ఏరియా హాస్పిటల్ పూర్తిస్థాయిలో పరిశీలన చేసి వర్కర్లను ఇబ్బందుల్ని అడిగి తెలుసుకుని వారికి న్యాయం చేయవలసిందిగా తమరికి మనవి చేయుచున్నాము అదేవిధంగా వెంటనే నర్స్ స్వర్ణలతపై సూపర్వైజర్ నాగరాజు పై విద్య ప్రాతిపదిక పైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కి న్యాయం చేయాలని తమ ద్వారా విజ్ఞప్తి చేశారు. నర్స్ స్వర్ణలత సూపర్వైజర్ నాగరాజులు అదేవిధంగా వర్గాలను ఇబ్బంది పెట్టినట్టయితే మిర్యాలగూడ లో ఉన్న అఖిలపక్ష పార్టీలతో కుల సంఘాలతో ప్రజాసంఘాలతో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ ముందు ధర్నా చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వారిలో మండల కార్యదర్శి ఏ రామలింగం జి యాదగిరి పి ఉదయ్ కుమార్ బిల్లా కనకయ్య షమీం శాంత జమ్ముల కోటయ్య గువ్వల అంజయ్య డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు పరిపాలన- ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ పథకాలు

## గ్రామ సర్వే సమస్యల పరిష్కారాం

మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) జూన్ 2

హన్వాడ మండలం పెద్దపల్లి గ్రామంలో సర్పంచ్ దీప్తిరఘురాం గౌడ్ ఆధ్వర్యంలో సమ్మిళిత అభివృద్ధిని మరియు సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలును నిర్ధారించడానికి, పెద్దదర్పల్లి గ్రామ పంచాయతీ గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఒక సమగ్ర గృహ సామాజిక-ఆర్థిక సర్వేను చేపట్టింది. సర్పంచ్ దీప్తిరఘురాం గౌడ్ మాట్లాడుతూ ఈ సర్వే కుటుంబ కూర్పు, విద్యా స్థాయిలు, ఆరోగ్య పరిస్థితులు, గృహ స్థితి, తాగునీరు మరియు పారిశుధ్య సౌకర్యాలు, పింఛన్లు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, జీవనోపాధి మరియు ఉపాధి అవకాశాలు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధి అవసరాలు, క్రీడలలో భాగస్వామ్యం, మహిళా సాధికారత, యువజన అభివృద్ధి, మరియు సామాజిక మౌలిక సదుపాయాల అవసరాలపై సవివరమైన సమాచారాన్ని సేకరిస్తుంది. ప్రతి ఇంటి వాస్తవ అవసరాలు మరియు ఆకాంక్షలను ప్రతిబింబించే విశ్వసనీయమైన గ్రామ స్థాయి డేటాబేస్‌ను ఏర్పాటు చేయడమే ఈ సర్వే యొక్క ప్రాథమిక లక్ష్యం. సేకరించిన సమాచారం సాక్ష్యాధారిత ప్రణాళిక, సమర్థవంతమైన వనరుల కేటాయింపు, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు పునాదిగా ఉపయోగపడుతుంది. పింఛన్లు, గృహ సహాయం, విద్యా మద్దతు, ఆరోగ్య సంరక్షణ సేవలు, వ్యవసాయ రాయితీలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో ఈ సర్వే సహాయపడుతుంది. ఇది మౌలిక సదుపాయాలు మరియు ప్రజా సేవలలోని లోపాలను అంచనా వేయడంలో కూడా సహాయపడుతుంది, తద్వారా గ్రామ పంచాయతీ స్థానిక అవసరాలకు ప్రాధాన్యతనిచ్చి, వాటిని సమర్థవంతంగా పరిష్కరించగలుగుతుంది. గ్రామానికి సంబంధించిన సమగ్ర డిజిటల్ ప్రొఫైల్‌ను రూపొందించడం ద్వారా, గ్రామ పంచాయతీ పరిపాలనను బలోపేతం చేయడం, పారదర్శకతను ప్రోత్సహించడం, పౌర భాగస్వామ్యాన్ని పెంచడం, మరియు అభివృద్ధి ప్రక్రియలో ఏ అర్హత గల కుటుంబం కూడా వెనుకబడిపోకుండా చూడటం లక్ష్యంగా పెట్టుకుంది. ఖచ్చితమైన సమాచారం మరియు సమాజ అవసరాల ఆధారంగా అభివృద్ధి జరిగే ఒక సంపన్న, స్వయం సమృద్ధిగల, మరియు సమ్మిళిత గ్రామాన్ని నిర్మించే దిశగా ఈ చొరవ ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది అని సర్పంచ్ దీప్తిరఘురాం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్, జీపీవో నవ్య, అంగన్వాడీ టీచర్లు సుభద్ర, పద్మ, గోవిందమ్మ, మహిళా సంఘాల సభ్యులు రాధమ్మ, పెంటప్ప, నర్సింలు, మహేష్ మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి....

**-సుమారు రూ.50 వేల కోట్లతో పరిగి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు...**

**పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి...**

**-అర్హత, అవకాశాలను బట్టి ప్రతి ఒక్కరికీ పదవులు : పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి**

పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి)

జూన్ 02

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మో హన్ రెడ్డి అన్నారు. మంగళ వారం పరిగి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. పరిగి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, రానున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ పటిష్టతకు సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ.. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుందని, అర్హత మరియు అవకాశాలను బట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రజా సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు. పరిగి నియోజకవర్గంలో సుమారు రూ. 50 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగు తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పరిగి పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే పరిగి నుంచి షాద్‌నగర్, వికారాబాద్ దిశగా నాలుగు లేన్ల రహదారుల నిర్మాణం, రూ. 27 కోట్లతో ఆధునిక ఆసుపత్రి నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అప్పా-- మన్నెగూడ రహదారి, నేవీ రాడార్ ప్రాజెక్టు, రైల్వే లైన్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి వార్డులో కమిటీల ఏర్పాటు, జెండా ఆవిష్కరణ కార్యక్ర మాలు నిర్వహించాలని సూచిం చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సార్ ప్రక్రియలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని, ప్రతి బూత్‌లో బిఎక్ ఏలు చురుకుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్-ఏ అధ్యక్షుడు పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, సీనియర్ నాయకులు కృష్ణ, రఘుమోహన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అశోక్, కార్యదర్శి రహీమ్ పటేల్, కో-ఆప్షన్ సభ్యుడు అక్బర్ హుస్సేన్, మండల అధ్యక్షుడు వెంకట్ రాములు, కౌన్సిలర్లు శ్రీనివాస్, యూసఫ్, ఏజాజ్, బాలు, చంద్రయ్య, ఆరిఫ్ పటేల్, కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, ఆనంద్, సీనియర్ నాయకులు బాదం శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్, సురేఖ రెడ్డి, శ్రీనివాస్, బాలు, యాదయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు జగన్, ఖదీర్, మాజిద్, హరిశ్చంద్ర, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.






**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు , గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చిదిద్దాలి**

**-జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను పంపిణీ చేసిన మంత్రి**

**-తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు.**

**-తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ::**

**-రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి**


మెదక్ జిల్లా ప్రతినిధి / నేషనలిస్ట్ వాయిస్ / జూన్ 2

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శక, జవాబు దారీతనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.జిల్లా మహిళా సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను మంత్రి మహిళలకు అందించారు . శంకరం పేట (ఆర్) మండలం గరిపల్లి గ్రామానికి చెందిన వారికి 5 మంది లబ్ది దారులకు ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరి పత్రాలు అందించారు. గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలన్నారు. విద్యార్థుల సంస్కృతిక కార్య క్రమాలు వీక్షకులను అలరించాయి. సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మంత్రి అభినందించి , మెమెంటో లు అందజేశారు. వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించి సుదీర్ఘంగా పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ,మున్సిపాలిటీ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,గ్రంధాలయల చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమర యోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దదర్పల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) జూన్ 2

జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ పంచాయతీ పెద్దదర్పల్లి గ్రామ సర్పంచ్ గుముడాల దీప్తిరఘురాం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దీప్తిరఘురాం గౌడ్ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారూ. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం వివిధ రంగాలలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజలను అభినందిస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని సర్పంచ్ దీప్తిరఘురాం గౌడ్ ఆకాంక్షించారు. అనంతరం పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ భరత్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, జీపీ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొల్చారం మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్

మెదక్ జిల్లా ప్రతినిధి ( నేషనలిస్ట్ వాయిస్ ) జూన్ 2

కొల్చారం, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొల్చారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం చరిత్రాత్మకమని, ఉద్యమ ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే కొల్చారం గ్రామ మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి, రాజా గౌడ్, అప్పాజీపల్లి ధనరాజ్, చిట్యాల యాదయ్య, సిద్ధి రాములు, బండల రాజేష్ , యాదగిరి వార్డ్ మెంబర్, అశోక్ కొల్చారం ఉప సర్పంచ్ గోపి సత్యనారాయణ, వనమాల శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.



# మక్తల్ నియోజకవర్గాన్ని సస్య శ్యామలం చేయడమే ధ్యేయం





మహబూబ్నగర్ (నేషనలిస్ట్ వాయిస్) జూన్ 2

రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. మక్తల్ లో ఈ నెల 4 వ తారీఖున ముఖ్యమంత్రి పర్యటన పై మంత్రి క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ నాయకులు, రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. జూన్ 4 వ తేదీన మక్తల్ ప్రాంతం లో సాగునీటి ప్రాజెక్టులపై సీఎం ఏరియల్ సర్వే చేయనున్నట్లు తెలిపారు.కృష్ణా నది పై కొల్పూర్–కొర్తికొండ వద్ద 1.8 టీఎంసీ, మురారి దొడ్డి – గంజి పల్లి, దేవ సూగురు వద్ద బ్రిడ్జి కం బారేజ్ లకు అదేవిధంగా భీమా నది పై సుకుర్ లింగం పల్లి, కుసుమూర్తి వద్ద బ్రిడ్జి కం బారేజ్ లకు కూడా ముఖ్య మంత్రి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ, కర్ణాటక సరిహద్దు ల్లో బ్యారేజీలు నిర్మించడం ద్వారా జిల్లాకు సాగు, తాగు నీటి సమస్య తీర్చవచ్చని తెలిపారు.ప్రాజెక్టు పరిధిలో 51 శాతం భూభాగం తెలంగాణకు, 49 శాతం కర్ణాటకకు ఉండటంతో రెండు రాష్ట్రాలకు సమాన ప్రయోజనం కలిగే విధంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. తెలంగాణ వాటా నీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర ప్రతినిధులతో కలిసి జూన్ 4, 5 తేదీల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కీలక సాగునీటి ప్రాజెక్ట్ లపై సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.5 వేల కోట్లతో మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మిస్తున్నామని అన్నారు. నర్వ మండలంలోని జంగంరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ప్రభుత్వం 175 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా 13 గ్రామాల్లోని సుమారు 7,500 ఎకరాలకు సాగునీరు అందనుందని చెప్పారు. సీఎం ఏరియల్ సర్వే సందర్భంగా ఆయా పరిధిలో ఉన్న మండలాల్లోని రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జెండాలు చేతబట్టి ముఖ్యమంత్రిని స్వాగతిస్తూ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

## మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయం న్యాయ అవగాహన సదస్సులో పాల్గొన్న జడ్జి ఇందిర

మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) జూన్ 2

మహబూబ్ నగర్ పట్టణం లోని మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కం , సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర న్యాయ సలహాలు సమస్యలపైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఆందోళన అవసరం లేదు అని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని ఆమె తెలిపారు. ఎప్పుడు కూడా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆమె సూచించారు. అలాగే చైల్డ్ మ్యారేజెస్ మరియు గృహహింస చట్టం, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం పర్యవేక్షకులు గుండా మనోహర్, టీ.కృష్ణ ప్యానెల్ అడ్వకేట్, సెట్విన్ విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్లు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## వికారాబాద్ రవాణా ట్రాన్స్ పోర్ట్ అధికారి (RTO) గా బాధ్యతలు స్వీకరించిన సుభాష్ చంద్రారెడ్డి.



వికారాబాద్ 2జూన్ (నేషనలిస్ట్ వాయిస్)

ఇబ్రహీంపట్నం నుండి రవాణా ట్రాన్స్ పోర్ట్ అధికారి సుభాష్ చంద్రారెడ్డి వికారాబాద్ బదిలీ అయ్యారు.గతంలో వికారాబాద్ రవాణాశాఖలో ఆర్ టి వో గా విధులు నిర్వహించిన పి.వెంకటరెడ్డి ఆసిఫాబాద్ బదిలీ అయ్యారు.

## ఐదు నూతన ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరు : పరిగి మండల విద్యాధికారి అంజయ్య

పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) జూన్ 02



పరిగి మండల పరిధిలోని ఎంపీపీఎస్ రూప్ ఖాన్ పెట్ , పరిగి హరిజనవాడ ,నస్కల్, మిట్ట కోడూర్, రాపోల్ గ్రామాలకు కొత్త ప్రీ-ప్రైమరీ విభాగాలు మంజూరైనట్లు పరిగి ఎంఈఓ అంజయ్య తెలిపారు. జూన్ 12 నుండి ప్రీ-ప్రైమరీ విభాగాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరైన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి అడ్మిషన్లు చేపట్టాలని సూచించారు. కొత్తగా 25 మంది విద్యార్థులను చేర్పించాలని ఆదేశించారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు ఆకర్షితులవుతున్న తల్లిదండ్రులకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రీ-ప్రైమరీ విద్య ద్వారా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఉపయోగపడే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు ఎంఈవో తెలిపారు.

# పరిగి పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) జూన్ 02**

తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా పరిగి పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రాము యాదవ్, పెంటయ్య గుప్తా, కన్వీనర్ నరసింహా, మండల అధ్యక్షురాలు అనసూయ, శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, నాగేష్ కంటెస్టెంట్ కౌన్సిలర్లు అనూష బాబ్జి , రాజేశ్వరి ప్రసాద్, మాధవి సురేష్, కేతావత్ సురేష్, పార్టీ నాయకులు ముకుంద నాగేశ్వర్, కుందేలు శ్రీశైలం, దోమ శ్రీశైలం, రాంచందర్, సీనియర్ నాయకుడు టీవీ నరసింహులు, ఎర్రగడ్డ పల్లి రమేష్, నరసింహ, శ్యామ్, కావలి లక్ష్మీ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత నోట్ బుక్కుల పంపిణీ చేసిన పరిగి ఎంఈవో అంజయ్య

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) జూన్ 02**

పరిగి మండల విద్యా వనరుల కేంద్రంలో మమగళవారం పరిగి మండల విద్యాధికారి ఎం అంజయ్య మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత నోటుబుక్కులను పలువురు ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడిసింగాపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జాంప్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టకోడూరు ఉపాధ్యాయుడు శ్రీనివాస్, గోవిందా పూర్ పాఠశాల ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి, ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది మోహన్ బాబు, శ్రీశైలం , చంద్రశేఖర్, శ్రీనివాస్ , భావు సింగ్ తదితరులు ఉన్నారు.




# పరిగిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) జూన్ 02**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం పరిగి తహసీల్దారు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు, అమరుల త్యాగాలు గురించి పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు విజయేందర్, అనిల్ బాబు, ఆర్ఐ దివ్య, జీపీవోలు, ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉదండాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ శేఖర్, వల్లూరు గ్రామ బిజెపి పార్టీ వాగ్రామర్డు సభ్యులు వెంకటేష్

**జడ్చర్ల ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) జూన్ 02 2026**

జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారి నాయకత్వం, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు సమక్షంలో ఉదండాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ శేఖర్, వల్లూరు గ్రామ బిజెపి పార్టీ వార్డు సభ్యులు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కాంగ్రెస్ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.



# మా తెలంగాణలో 1200 మంది అమరులైనప్పుడు ఎక్కడ పండుకున్నావు పవన్ కళ్యాణ్

**హైదరాబాద్ (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) జూన్ 2**



మా తెలంగాణలో 1200 మంది అమరులైనప్పుడు ఈ సినీ ఇండస్ట్రీ వాళ్ళు ఎక్కడ పడుకున్నారు వాళ్ళ ఎక్కువ శాతం విరాళాలు ఎక్కడ ఇచ్చారు మనకు వరదలు వచ్చినప్పుడు మన తెలంగాణ వాళ్లు బాధలు పడుతున్నప్పుడు మనవాళ్లు చనిపోయినప్పుడు ప్రతి సమస్యలో మనం మన వాళ్ళ కోసం పోరాడుతున్నప్పుడు అప్పుడు ఉద్యమాలు జరిగినప్పుడు ఈ ఫిలిం ఇండస్ట్రీ వాళ్ళు పవన్ కళ్యాణ్ ఎక్కడ పడుకున్నాడు అని నా ప్రశ్న వీళ్ళు మన తెలంగాణ వాళ్లకు ఫస్ట్ ఛాన్స్ ఇవ్వకుండా డైరెక్టర్లుగా సినీ హీరోలుగా వీలైన్లుగా మా తెలంగాణ ఫిలిం ఇండస్ట్రీ ఎక్కడ ఉన్నది నైజాం ఏరియా అంతా వీళ్ళే డబ్బులు సంపాదించుకుంటున్నారు మన తెలంగాణ వాళ్లు ఎక్కడ ఉన్నారు డైరెక్టర్గా ప్రతి ఒక్కరుగా దిల్ రాజు తప్ప వేరే పేరు వినిపిస్తలేదు. ఈరోజు ఎక్కడున్నారు దేవరకొండ విజయ్ గాని నిఖిల్ సిద్ధార్థ గాని ఇంకా మరెన్నో నితిన్ గాని ఎక్కడున్నారు ఈ పేరు కాకుండా ఇంకెవరైనా హీరోలైనారా తెలంగాణలో మనము వాళ్ళ సినిమాలు చూసి వాళ్లకు డబ్బులు సంపాదించి ఇవ్వడం తప్ప మా తెలంగాణ వాళ్లు చేసింది ఏమీ లేదు మా తెలంగాణకు వీళ్ళ వల్ల వచ్చింది ఏమీ లేదు డౌన్ డౌన్ పవన్ కళ్యాణ్ ఖబడ్దార్ మా తెలంగాణ గురించి ఎక్కువ మాట్లాడితే నువ్వు పోటీ చెయ్ మీకు చూపిస్తాము మా బహుజన రాజ్యం వచ్చిన తర్వాత మీరు ఎక్కడ పోతారు అది కూడా చూపిస్తాం ముమ్మాటికి తెలంగాణ మా అయ్య జాగిరే జై బహుజన జై తెలంగాణ ఇట్లు మీ రమేష్ బహుజన సుప్రీంకోర్టు అడ్వకేట్

# శివారెడ్డిపల్లిలో ఘనంగా తెలంగాణ అభివృద్ధి ఉత్సవాలు

### -ఉపాధి హామీ కూలీలతో కలిసి జెండా ఆవిష్కరణ

### - అల్పాహారం ఏర్పాటు చేసిన గుడాటి శ్రీకాంత్ రెడ్డి

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 2:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ అభివృద్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర సాధన ఫలితాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీల మధ్య ప్రత్యేకంగా తెలంగాణ అభివృద్ధి ఉత్సవాలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుడాటి లక్ష్మమ్మ కుమారుడు, దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుడాటి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం ఏర్పాటు చేసి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గ్రామీణాభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ గౌడ్, వార్డు సభ్యులు పి. సత్యనారాయణ, పి. శ్రీనివాస్, విలేజ్ సెక్రటరీ సహారా బేగం, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### గ్రామ పంచాయతీ జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ మాలి మచ్చేందర్ రెడ్డి

### రాకొండ ప్రాథమిక పాఠశాలలో జెండా ఆవిష్కరణ

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 2:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమ మండలంలోని రాకొండ ప్రాథమిక పాఠశాలలో సోమ వారం ఘనంగా వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించు కున్నారు. అనంతరం విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ చరిత్ర, రాష్ట్ర అభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాల గురించి ఉపా ధ్యాయులు వివరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, సాంస్కృతిక కార్య క్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.




# దోమ ప్రభుత్వ పాఠశాల టాపర్లకు సర్పంచ్ నగదు ప్రోత్సాహకాలు

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి

**దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి నగదు పురస్కారాలతో సత్కరించారు. పాఠశాల టాపర్ జి. ప్రేరణకు రూ.10,000, రెండో స్థానంలో నిలిచిన ఈ. వైశాలికి రూ.5,000 నగదు బహుమతులను అందజేశారు. పదో తరగతి హాల్ టికెట్లు పంపిణీ చేసిన సందర్భంగా విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు స్కూల్ టాపర్లకు నగదు బహుమతులు అందజేస్తానని ఇచ్చిన హామీని సర్పంచ్ నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ, చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఉన్నత లక్ష్యాల సాధనకు దోహదపడతాయని అన్నారు. ఈ ఏడాది అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందబోతున్న ప్రేరణను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై అధిక ఖర్చులు చేయకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, ఎంపీడీవో గ్యామ, ఉప సర్పంచ్ భర్త రమేష్ యాదవ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమ గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణాభివృద్ధి, విద్య, సాగునీరు, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.



# తెలంగాణ అమరవీర్ుల ప్రాణత్యాగల ఫలితమే

## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి






**చిన్న శంకరంపేట జూన్ 2,**

**( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమంలో అమరుల ప్రాణ త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రమని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో భాగంగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ గత పది ఏండ్ల పాలనలో అప్పుల కుప్పగా మార్చిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఒకే కుటుంబం లబ్ధి పొందిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఎంతోమంది అమరులు అయ్యారని, వారి త్యాగాలను వెల కట్టలేదని ఆయన తెలిపారు. అమరుల ప్రాణత్యాగా ఫలమే తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ , ఉప సర్పంచ్ భాను ప్రసాద్,తాసిల్దార్ మాలతీ, ఎంపిడివో దామోదర్, రామయం పేట తూప్రాన్ డీఎస్పీ నరెందర్ గౌడ్, రామయంపేట్ సర్కిల్ సిఐ సైదా నాయక్,ఎస్సై శివానందం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్, మాజీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, రవి గౌడ్, ఎర్రి కుమార్, రెడ్డి గోపాల్, శివానందం, శంభుని రాజు కుమార్, తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహావీర్ హాస్పిటల్‌లో వైద్యుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### --డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి,

**వికారాబాద్ 2జూన్ (నేషనలిస్ట్ వాయిస్)**



వికారాబాద్ పట్టణంలోని మహావీర్ హాస్పిటల్‌లో ఇటీవల ఓ రోగి బంధువులు వైద్యుడిపై దాడి చేయడం, ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో దురుసుగా ప్రవర్తించడం అత్యంత విచారకర మని, ఖండించదగినదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అదేవిధంగా, కొందరు స్థానిక రాజకీయ నాయకులు ఆసుపత్రి సూపరిం టెండెంట్‌ను వ్యక్తిగతంగా దూషిస్తూ, అవమానకర వ్యాఖ్యలు చేయడం కూడా తీవ్రంగా అభ్యంతర కర మని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రాత్రింబవళ్లు సేవలందించే వైద్యులపై, వైద్య సిబ్బందిపై ఇలాంటి ప్రవర్తన సమాజానికి మంచి సంకేతం కాదన్నారు. వైద్యులు తమ విధులను నిర్వర్తిస్తూ రోగుల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తుంటారు. అలాంటి సేవాభావంతో పనిచేసే వైద్యులపై దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడడం వల్ల వారి మనోధైర్యం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య వృత్తి గౌరవాన్ని కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ పట్టణ సీఐను డాక్టర్ రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. డాక్టర్లపై దాడులు కొనసాగితే వైద్యులు భయాందోళనలకు గురై సేవలందించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందాలంటే వైద్యుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, వైద్యులు మరియు వైద్య సిబ్బందికి సురక్షిత వాతావరణం కల్పించాలని ఆయన కోరారు."వైద్యుల భద్రతే రోగుల భద్రతకు పునాది" అని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ సాధ్యం

## కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో విఫలం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి

**చిన్న శంకరంపేట జూన్ 2, ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న శంకరంపేటలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల పోరాటం అమరవీరుల త్యాగ ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రం చిందించిందన్నారు కెసిఆర్ 14 ఏళ్ల పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు అన్ని వర్గాల ప్రజలను ఉద్యోగులను విద్యార్థులు మేధావులను ఏకతాటిపైకి తెచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు ఉద్యమంలో కేసీఆర్ ఎన్నో అవమానాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటె ఏకైక లక్ష్యంగా ముందుకు వెళ్లారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రం సాధించాక కేసీఆర్ 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని తెలిపారు రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ఉచిత కరెంటు రైతు బీమా రైతు బంధు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు రైతులకు సమయానికి ఎరువులను విత్తనాలను అందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేశారని ప్రస్తుతం రైతులకు అలాంటి పరిస్థితి లేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎరువులను కొనాలన్న ధాన్యాన్ని అమ్ముకోవాలని నరకయాత్రను అనుభవిస్తున్నారని ఆరోపించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కావాలని కోరుకుంటున్నారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మార్పు అనే పేరుతో ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లావణ్య రెడ్డిమాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి స్వామి రాజుదయానంద యాదవ్ సుధాకర్ శ్రీను మాజీ ఎంపిటిసి వేమా వెంకటేశం ఉప్పరి శీను నాయకులు బాగా రెడ్డి శ్రీను రాజకుమార్ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మరోసారి మోసపోవద్దు.. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి:

## బి ఆర్ఎస్ నేత రాజిరెడ్డి

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 2:**

తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోకుండా మేధావులు, తెలంగాణ వాదులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని దోమ మండల బీఆరెస్ నాయకులు కె. రాజిరెడ్డి, జి. మల్లేశం, బోయిని లక్ష్మయ్య, గోపాల్ గౌడ్, రాజగోపాల్ చారి పిలుపునిచ్చారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దోమ మండల కేంద్రంలో జాతీయ జెండా, పార్టీ జెండాలను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వ్యవసాయం చేసిన రైతులు పండించిన పంటను అమ్ముకునేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెవెన్యూ ఆదాయాలు పెరిగి వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయని, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారిందని రాజిరెడ్డి వ్యాఖ్యానించారు.రియల్ ఎస్టేట్, వ్యవసాయం, పరిశ్రమలు, పెట్టుబడుల రంగాల్లో మందగమనం ఏర్పడడంతో దాని ప్రభావం నేరుగా సాధారణ ప్రజలపై పడిందని, వ్యాపార రంగాలు కూడా కుదేలయ్యాయని ఆయన అన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఖాజా పాషా, వార్డు సభ్యులు మైను, వెంకటయ్య, బీ ఆర్ఎస్ నాయకులు గొల్ల శ్రీనివాస్, రమేష్, నవీన్, పెంటయ్య, కమర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమున పుట్టలగడ్డ తండాలో ఎగరని జాతీయ జెండా..

**దామరచర్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి.**



దామరచర్ల మండలంలోని పుట్టలగడ్డ తండా గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సమున జాతీయ జెండాను ఎగురవేయకుండా ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబరాలు అంబరాన్ని అంటిన వేళ ఇక్కడ మాత్రం జాతీయ జెండాను నిర్లక్ష్యం చేసి అవమానించినట్టు పలువురు ఆరోపిస్తున్నారు. ఇట్టి నిర్లక్ష్య వైఖరి పై ఆరా తీసి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మంచిర్యాలలో తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం





## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల జిల్లా,జూన్ 02,నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి వారి త్యాగాలను స్మరించుకున్నారు.అనంతరం మంచిర్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్,జిల్లా పోలీసు అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

**ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్యార్థులు,యువత,ప్రజల త్యాగాలు,ఉద్యమ స్ఫూర్తి ఉన్నాయని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు,త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం,సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.అనంతరం తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అందజేస్తున్న మోటారు వాహనాల (స్కూటీల) పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,జిల్లా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “రైతాంగం వద్ద ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉన్నా అన్నింటినీ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది”

## - ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జూన్ 02, నేషనలిస్ట్ వాయిస్ :**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు అధైర్యపడొద్దని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. “రైతాంగం వద్ద ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉన్నా అన్నింటినీ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. అధైర్య పడొద్దు. తడిచిన ధాన్యానికి కూడా కనీస మద్దతు ధర ఇస్తుంది. ప్రతి గింజా కొంటాం. రెండు రోజులు వెనకాముందు.. ప్రతి గింజా కొంటాం..” అని ధైర్యం చెప్పారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తప్పుబట్టారు. కేవలం మద్దతు ధర ప్రకటించి వదిలేయడం కాకుండా రాష్ట్రంలో పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ బాధ్యతను గుర్తుచేశారు. ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం మిగతా రాష్ట్రాలకు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించి అత్యంత కీలకమైన ధాన్యం కొనుగోలు, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరిని ముఖ్యమంత్రి ఎత్తిచూపారు. మహారాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ రెండు కీలక అంశాల్లో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. అందుకు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పై గురుతరమైన బాధ్యత ఉందని గుర్తుచేశారు. కేంద్రం తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తే తదుపరి తీసుకోవలసిన చర్యలపై జూన్ 15 తర్వాత కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. “తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత -- చేవెళ్ల పూర్తి చేయడం వల్ల ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం ఉంటుంది. ఆదిలాబాద్ అనగానే తుమ్మిడిహెట్టి గుర్తొస్తుంది. ఆ ప్రాజెక్టును చేపట్టడానికి ఏడాది కాలంగా మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నాం. కానీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించడం లేదు. రాష్ట్రాల మధ్య చర్చలు సంప్రదింపుల ద్వారా నీటి సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రధానమంత్రి చెబుతున్నారు. అంతరాలు, అవాంతరాలను తొలగించుకోవడానికి సమయం ఇవ్వాలని మహారాష్ట్ర సీఎం గారికి లేఖ రాశాం. కానీ మహారాష్ట్ర సీఎం తెలంగాణ పట్ల వివక్ష చూపుతున్నారు. సమస్య పరిష్కరించుకోవడానికి కనీస గౌరవం కూడా పాటించడం లేదు” అని ఆరోపించారు. “నిర్లక్ష్యం చేస్తే, అవమానిస్తే తెలంగాణ ఊరుకోదు. మా బాధను, ఆవేదనను అర్థం చేసుకోండి. ఈ విషయంలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి దూతగా వ్యవహరించాలి. ప్రజా ప్రభుత్వానికి బేషజాలు లేవు. పంతాలు పట్టింపులు లేవు అని అన్నారు. “తుమ్మడిహెట్టి పూర్తి చేయడానికి మహారాష్ట్రలో 2 వేల ఎకరాల భూ సేకరణ చేయాలి. అందుకు మహారాష్ట్ర అంగీకరించాలి అని పేర్కొంటూ పోలవరం ప్రాజెక్టు కోసం గతంలో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో కలిపిన విషయాన్ని ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి విషయాన్ని పదే పదే లేవనెత్తుతున్నా, లేఖలు రాస్తున్నా స్పందించే ప్రయత్నం చేయడం లేదు. మీకు పంచాయతీ కావాలా.. పరిష్కారం కావాలా అంటే మాకు పరిష్కారం కావాలని కోరుకుంటాం. రైతాంగ సమస్యల పరిష్కారమే నాకు కావాలి” అని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. “రాష్ట్రంలో ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం. ఇంకా 10 నుంచి 12 లక్షల మెట్రిక్ టన్నులు ఉండొచ్చని అంటున్నారు. 75 లక్షల వడ్లను సేకరించనున్నాం. ధాన్యాన్ని కేంద్రం సేకరించాలి. మిగతా రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణకు ఇవ్వడం లేదు” అని ఆరోపించారు. రాష్ట్రంలో మొక్కజొన్నలు 40 లక్షల టన్నులు పండాయి. కనీస మద్దతు ధర



ప్రకటించిన కేంద్రం మన మక్కలు, జొన్నలు, పొద్దుతిరుగుడు కొనుగోలు చేయాలి. కేంద్రం కొనుగోలు చేసేలా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకోవాలి అని కోరారు. “తెలంగాణ రైతులు అనాథలు కాదు. దిక్కులేని వారు కాదు. తెలంగాణ ప్రజలకు గళమే లేదని అనుకోవద్దు. మహారాష్ట్రతో పరిష్కారం కావాలన్నా, విత్తనాలను, ధాన్యం కొనాలన్నా కేంద్రం ముందుకు రావాలి..” అని ముఖ్యమంత్రి అన్నారు. “గడిచిన 60, 70 ఏండ్లుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్లక్ష్యానికి గురైంది. అంతటి నిర్లక్ష్యానికి గురైన ఆదిలాబాద్ లో సమస్యల పరిష్కారం అంత ఆషామాషీ వ్యవహారం కాదని తెలుసు. కానీ జిల్లా అభివృద్ధి కోసం దృఢమైన సంకల్పంతో ప్రయత్నం చేస్తున్నాం” అని చెప్పారు. “ఆదివాసీ బిడ్డలు కోరేది ఆత్మగౌరవంతో బతకడానికి సొంత ఇండ్లు కావాలని. రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతున్నా పేదవాడి సొంతింటి కల నెరవేర్చకపోతే వృథా. నాగోబా జాతర ఆహ్వానం అందించడానికి వచ్చినప్పుడు పటేళ్లు గూడాల్లో పేదలకు పక్కా ఇండ్లు ఇవ్వాలని కోరారు. అందుకే ఐటీడీఏ ప్రాంతాల్లో 21 వేల అదనపు ఇండ్లను మంజూరు చేశాం.ఇంకా కొంతమంది ఇండ్లు రాలేదని చెప్పారు. ఈ తెలంగాణ రాష్ట్రంలోని తండాలు, గూడాల్లో నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి. అందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి” అని ముఖ్యమంత్రి వేదిక నుంచి సంబంధిత మంత్రి కి ఆదేశాలిచ్చారు. “పేదోడు గుడిసెలో ఉండొద్దు. పార్టీలకు అతీతంగా వివక్షలేని రాజకీయాలు, వివక్ష లేని సంక్షేమం, అభివృద్ధి చేయాలన్నది మా ఆలోచన. ఈ ఉమ్మడి జిల్లాలోని ప్రజాప్రతినిధులు గూడాల్లో ఇండ్లు లేని పేదలను గుర్తించాలి. వారికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో గుడిసెలు లేని గూడాలను చూడాలనుకుంటున్నా. గ్రామ సభలు పెట్టి జాబితాలు సిద్ధం చేయండి. అవసరమైతే నాలుగు రోజులు ఇక్కడే ఉండి గూడాల్లో ఇండ్ల అవసరాలను గుర్తించాలని జిల్లా ఇంచార్జీ మంత్రిని ఆదేశించారు. సంవత్సరం తిరిగేలోపు గూడాల్లో ఒక్క గుడిసె కూడా ఉండటానికి వీలులేదు. అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి. తల తాకట్టు పెట్టయినా ఇండ్లు కట్టిస్తాం. పిల్లల ఫీజులు, ఉద్యోగుల పెన్షన్ల వంటి ఎన్ని కష్టాలున్నా ఇందిరమ్మ ఇండ్లకు ఒక్క బిల్లు కూడా ఆపలేదు. వచ్చే సెప్టెంబర్ 17 వ తేదీ 2026 నాటికి రాష్ట్రంలో మరో లక్ష ఇండ్లల్లో గృహప్రవేశాలు చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలి” అని మంత్రి పొంగులేటి గారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , జూపల్లి కృష్ణా రావు , ధనసరి అనసూయ సీతక్క , డాక్టర్ వివేక్ వెంకటస్వామి తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన ప్రజల ఆత్మగౌరవ పోరాట ఫలితం....

### తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు.....

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలగిరి శ్రీనివాస్

**ఆలూర్ జూన్ 2 నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల ఉద్యమాలు, అమరవీరుల త్యాగాలు మరియు ప్రజాస్వామ్య పోరాటాల ఫలితమని అన్నారు. దశాబ్దాల పాటు సాగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని చివరకు విజయాన్ని సాధించిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ద్వారా ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవం నిలబడటంతో పాటు అభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, రైతు సంక్షేమం, విద్య, వైద్యం, తాగునీటి సదుపాయాల విస్తరణలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారి ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత తెలంగాణ చరిత్రను తెలుసుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.సోనియా గాంధీ ప్రత్యేక చొరవతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి పనిచేసిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నీలగిరి శ్రీనివాస్ కోరారు.

# పేటలో ఘనంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### భీమన్నల్లి శంకర్ విగ్రహాన్ని సదాశివపేటలోని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత

**(సదాశివపేట టౌన్ రిపోర్టర్ నేషనలిస్ట్ వాయిస్ జూన్ 2 )**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో సదాశివపేట పట్టణ 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరై తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలంగాణ ఆవిర్భావ లక్ష్యమని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ తొలి అమరుడా నీకు జోహార్లు అంటూ ఆనాడు మొదటగా 1969 జనవరి 13న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి ఏర్పాటయ్యిందని, ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పలువురు కలిసి తెలంగాణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. 1969 జనవరి 24న మన సదాశివపేటలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడంతో 14 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో 17 ఏళ్ల విద్యార్థి భీమనపల్లి శంకర్, సారా కృష్ణలు తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని పులిమామిడి మమత గుర్తుచేశారు. వారి కుటుంబాలకు మన ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.1969 తెలంగాణ ఉద్యమంలో భీమన్ పల్లి శంకర్ తొలి అమరుడిగా చరిత్రలో నిలిచాడన్నారు. వారి విగ్రహాన్ని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. సి.ఎం.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కోరుకుంటూ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ కమీషనర్, అధికారులు, అనధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించిన



ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ జూన్ 02 నేషనలిస్ట్ వాయిస్**

నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్,పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని, పట్టణంలోని పలు ముఖ్య కార్యాలయాలు, ప్రాంగణాలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఉదయం నుంచే నియోజకవర్గ కేంద్రంలో పండుగ వాతావరణంలో సాగిన ఈ పతాకావిష్కరణ కార్యక్రమాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.మొదటగా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణాలలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమ హారతి గారు మరియు మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి అధికారికంగా జాతీయ జెండాలను ఆవిష్కరించి,



వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే గారి నివాసం వద్ద, అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదికైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అక్కడి నుండి నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రసంగిస్తూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సాధించిన ప్రగతిని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించేందుకు తాము నిరంతరం కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పౌరుడికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు,మున్సిపల్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామపంచాయతీలో జెండా ఎగురవేసి, అమరవీరులకు ఘన నివాళులు

### అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం-

### గ్రామ సర్పంచ్ మ్యా డారం పాల్

**గోదావరిఖని జూన్ 02 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మ్యాడారం గ్రామం గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ మేడారం వీర్ పాల్ గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఎండ ఎగరవేయడం జరిగింది. గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ అమరవీరులకు సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారిత్యాగాలనుస్మరించుకున్నారు.అనంతరం మ్యాడారం గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహి స్తుంది ఇబ్బందికి నూతన వస్త్రాలు సమర్పించడంజరిగింది.అలాగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్యార్థులు, యువత, ప్రజల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఉన్నాయని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని గ్రామ సర్పంచ్ మ్యాడారం వీరు పాల్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖకు ఇంటర్‌సెప్టర్ వాహనం..



**(సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ మే 2 )**

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిసి. దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం.ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ స్పందించడానికి 24ఐ7 అందుబాటులో ఉంటుంది.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుమానాస్పద పరిస్థితులను వీడియో రికార్డు చేయగల సామర్థ్యం కలిగి ఉంది : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ రోజు (02.06.2026) సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు ఇంటర్‌సెప్టర్ వాహనాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి. దామోదర రాజనర్సింహ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వాహనం పనితీరును వివరించగా, ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మెంట్‌ను వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి.దామోదర రాజనర్సింహ గారి చేతుల మీదుగా పోలీసు ఇంటర్‌సెప్టర్ వాహనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ వాహనం రాత్రి గస్తీ నిర్వహించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుమానాస్పద




పరిస్థితులను వీడియో రికార్డు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు.హైవేలపై వాహనాల వేగాన్ని గుర్తించి, ఫోటోలు క్యాప్చర్ చేస్తుందని తద్వారా పరిమితికి మించిన వేగంతో వెళుతున్న వాహనాలకు ఫైన్ విధించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు 24ఐ7 అందుబాటులో ఉంటుందని, ఈ వాహనంలో ఆయుధ సిబ్బందితో పాటు ట్రాఫిక్ సిబ్బంది కూడా విధులు నిర్వహిస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ స్పందన అందించే విధంగా ఉంటుందని ఎస్పీ వివరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ద్వారా జిల్లాకు విశేష ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ఈ సంవత్సరం ఫిబ్రవరిలో “షీ-షట్లర్” పేరుతో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు శాఖ, ఎస్.ఎస్.ఎస్.సి ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్.ఎస్.ఎస్.సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ జూన్ 2 )

బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి పిలుపు మేరకు ప్రతిజ్ఞ చేసిన బి ఆర్ స్ పార్టీ నాయకులుజిన్నారం మునిసిపల్ బి ఆర్ స్ పార్టీ ఆఫీస్ వద్ద జాతీయ జండా ఆవిష్కరణ ఈ రోజు పఠాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మునిసిపల్ లో బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరించడం జరిగింది అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షల ఫలితంగా సాధించిన తెలంగాణ ఆత్మగౌరవాన్ని గుర్తు చేసుకుంటూ జిన్నారం మునిసిపల్ బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జనార్ధన్ గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న ఎస్సై మధుసూదన్ రెడ్డి

సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ జూన్ 2:-



సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పోలీసు సిబ్బంది జాతీయ గీతాలాపన చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వెనుక వేలాది మంది ఉద్యమకారులు, విద్యార్థులు, ప్రజల త్యాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని గుర్తుచేసుకుంటూ, రాష్ట్ర పురోగతిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎస్సై సూచించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరిలో రాష్ట్రంపై గర్వభావాన్ని పెంపొందించే సందర్భంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు

### మన్ సాన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ

### పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

### లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన ప్రజాప్రతినిధులు అధికారులు

సంగారెడ్డి, నేషనలిస్ట్ వాయిస్ జూన్ 01:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహప్రవేశాల మహోత్సవం జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసిఫాబాద్లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోను ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభోత్సవాలు చేసారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొని లబ్ధిదారులతో గృహప్రవేశాలను చేయించారు. ఆందోల్ మండలం మన్సాన్ పల్లిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించారు. నీరుడి జ్యోతి, గొల్ల లావణ్య, వంగ సుజాత లబ్ధిదారుల ఇండ్లను మంత్రి ప్రారంభించి గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. దశాబ్దాలుగా గూడు కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని కల్పించే ఆస్తి అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హత గల కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, సొంత ఇంటి కల నిజం కావడం జీవితంలో మరచిపోలేని ఆనందమని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ కుటుంబాలకు శాశ్వత భద్రతను కల్పించిందని, సమాజంలో ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రికి మరియు ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు






### సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన: మంత్రి దామోదర రాజనర్సింహ

### అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం

### స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ

సంగారెడ్డి, నేషనలిస్ట్ వాయిస్ జూన్ 2:--

తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఐబీ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 2

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని చారిత్రాత్మక గాంధీ చౌక్ వద్ద జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి,పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కాంగ్రెస్ అధిష్ఠానంపై నిరంతరం ఒత్తిడి తెచ్చి రాష్ట్ర సాధనకు కృషి చేశామని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ వేదికగా ప్లకార్డులు ప్రదర్శించడం, సభా కార్యక్రమాలను అడ్డుకోవడం, సామూహిక రాజీనామాలు చేయడం వంటి పోరాటాల ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయిలో వినిపించారని గుర్తు చేశారు. తెలంగాణ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు జరిగిన సమయంలో కూడా తెలంగాణ ఎంపీలు ధైర్యంగా పోరాడి బిల్లు ఆమోదానికి సహకరించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వల్ల ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి రాజకీయ నష్టం వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఉద్యమంలో జరిగిన త్యాగాలను కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్లి ఆమెను ఒప్పించడంలో తెలంగాణ ఎంపీలు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆ పోరాటంలో నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా తాను భాగస్వామి కావడం గర్వకారణమని తెలిపారు. అలాగే గాంధీ చౌక్ చారిత్రాత్మక ప్రాధాన్యతను వివరిస్తూ, నిజాం పాలనకు వ్యతిరేకంగా అప్పటి కాంగ్రెస్ నాయకులు శివరావు శెట్కార్ ఇక్కడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారని చెప్పారు. ఆ ఘటన కారణంగా ఆయనను రెండు సంవత్సరాల పాటు ఔరంగాబాద్ జైలుకు తరలించారని గుర్తు చేశారు. ఆ చారిత్రక సంఘటనకు గుర్తుగా ప్రతి సంవత్సరం శెట్కార్ కుటుంబ సభ్యులు ఇక్కడ జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజ ప్రభుత్వం అభివృద్ధి లో దూసుకోపోతుంది అన్నారు తరువాత ఎమ్మెల్యే గారి స్వగృహం ముందు డఎమ్మెల్యే కార్యాలయం లో జరిగిన జాతీయ పతకవిష్కర కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పురంజాన్, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,, మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్,లక్ష్మణ్,బాణపురం రాజు,మహేష్,మైతబ్, షారుఖ్, సుబుర్, కోప్సన్ సభ్యులు ముంతాజ్, మొహీద్,అశ్వక్ షెట్,రషీద్,కొండల్ రెడ్డి, జ్ఞాన్ రెడ్డి, పాల్గొన్నారు.




# మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్

### అధ్యక్షులుగా జక్కం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక

మోర్తాడ్ జూన్ 2 నేషనలిస్ట్ వాయిస్



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్,అధ్యక్షులుగా జక్కం అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... ఈ సందర్భంగా జక్కం అశోక్ మాట్లాడుతూనాపైన నమ్మకంతో నాకు ఈ బీసీ సెల్ అధ్యక్ష పదవిని కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం ఉత్తర్వులను జారీ చేసింది. తమ నియా మకానికి కృషి చేసిన ,బాల్కొండ నియోజక వర్గ ఇంచార్జీ ముత్యాలా సునీల్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..అలాగే బీసీ సెల్ సామాజిక వర్గానికి నావంతు గా తగిన న్యాయం చేసి బీసీ,సామాజిక వర్గాన్ని బాల్కొండ నియోజక వర్గం లో మోర్తాడ్ మండల కేంద్రాన్ని మొదటి స్థానం లో ఉంచుతాను అని పత్రిక సమావేశం లో తెలియజేశారు .

# అనుమతి లేకుండా నడుపుతున్న ఆటమ్ జూనియర్ కళాశాల భవనాన్ని డి ఐ ఇ ఓ సీజ్ చేయడం జరిగింది

సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ జూన్ 2


యుఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నాఈరోజు సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో ఉన్న ఆటమ్ జూనియర్ కళాశాలకి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న కళాశాలను ఈరోజు యూఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కళాశాల భవనాన్ని డీఐఈఓ ఆధ్వర్యంలో మూసివేయడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, జిల్లాలో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ప్రచారం చేసుకుంటూ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయి, వాటికి ప్రభుత్వ అనుమతులు ఇవ్వటం లేదు, అదేవిధంగా షిఫ్టింగ్ పేరుతో విద్యాసంస్థలు నడుపుతున్నామని అధికారులు వచ్చి అడిగినప్పుడు కనీసం రెస్పాండ్ కాకుండా మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అని పద్ధతిలో యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. ఈ కళాశాలపై గతంలో డిఐఈఓ వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. ణఆవశీ నోటీసులు ఇచ్చిన కనీసం వాటికి రిప్లై కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తున్న తీరుపై సరికాదు అన్నారు. విద్యార్థుల వారి తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు జూనియర్ కళాశాలపై తక్షణమే నిగా పెట్టాలని అనుమతులు లేనటువంటి ప్రతి ప్రైవేట్ కళాశాలను మూసివేయాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవి తేజ, దుర్గ ప్రసాద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



# ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

మోర్తాడ్ జూన్ 2 నేషనలిస్ట్ వాయిస్

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండల కేంద్రంలో ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్ వద్ద,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఏ ఏ ఓ,పురుషోత్తం జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు . జె ఏ ఓ, రమణ, ఈ ఆర్ ఓ, సిబ్బంది. ఏఎన్ ఎమ్, విజయ లక్ష్మి , సుప్రియ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



# అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగల ఫలితంగా సాధించుకున్నదే తెలంగాణ రాష్ట్రం

### సంగారెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి జూన్ 2

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తేది: 02.06.2026 నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉదయం 07:20 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకతూ 13 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి, యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాద్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, పోక్సో అత్యాచార కేసుల గురించి జిల్లా ప్రజలను కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐ. టి. సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్.ఐ.లు సురేష్, డానియెల్, శ్రీనివాస్ రావ్, డి.పి.ఓ సూపర్డెంట్ మోహనప్ప, అశోక్, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన

## టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02,నేషనలిస్ట్ వాయిస్ :**

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..మిలియన్ మార్చ్ ను తలపించేలా భూపోరాటం. జులై 2 న ఉప్పల్ భగాయత్ లో పెద్ద ఎత్తున భూపోరాటం చేస్తాం. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిస్తున్న. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి ప్రకటన చేయకపోవటం దుర్మార్గం. ఆగస్ట్ 6 లోగా ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి. తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన వారిని మది నిండా, ఆర్తితో గుర్తు చేసుకుంటున్నాం. కచ్చితంగా వారందరీ రుణం తీర్చుకుంటామని మాట ఇస్తున్నా. ఆస్తులు, ఉద్యోగాలు పొగొట్టుకోని మరో స్వాతంత్ర పోరాటం మాదిరిగా తెలంగాణ ఉద్యమం చేసిన వారందరికీ సెల్యూట్. తెలంగాణ ఉద్యమానికి ఒక దిక్సూచిగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలి. తెలంగాణ సాధించుకున్న 12 ఏళ్ల తర్వాత కూడా మనం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోకపోవటం అన్యాయం.తెలంగాణ జాగృతి తరఫున నాలుగు జిల్లాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవించుకున్నాం. కానీ హైదరాబాద్ లో ఆయన విగ్రహం ఉండాల్సిన అవసరముంది. అందుకే నిన్నటి రోజున విగ్రహం పెట్టాలంటూ ముఖ్యమంత్రికి లేఖ రాయటం జరిగింది. జయశంకర్ సార్ విగ్రహం కోసం 2014 నుంచి కూడా మేము ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. 2017 లో అప్పటి మున్సిపల్ శాఖకు కూడా లేఖ రాశాం. కానీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక పునాదులు వేసిన జయశంకర్ సార్ విగ్రహం రాష్ట్ర రాజధానిలో ఉండాల్సిందే. మాకు అవకాశం ఇస్తే విగ్రహా ఏర్పాటు ఖర్చుతో పాటు లైఫ్ టైమ్ మెయింటెనెన్స్ మేమే చేస్తాం. లేదంటే ప్రభుత్వమే అంతకన్నా గొప్పగా చేస్తామంటే కూడా చేయాలని కోరుతున్నా. ఆగస్ట్ 6 న జయశంకర్ సార్ జయంతి ఉంది. ఆ లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. మున్సిపల్ శాఖకు మేము ఇచ్చిన లేఖను అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి. తెలంగాణ ఉద్యమం అనేది మరో స్వాతంత్ర పోరాటం మాదిరిగా జరిగింది. ఇప్పుడున్న పిల్లలకు ఈ ఉద్యమం గురించి పూర్తిగా తెలియదు. కానీ వారంతా మన చరిత్రను తెలుసుకోవాలి. ఎంతో మంది ప్రాణత్యాగాలు, ఉద్యమాలు చేసి ఈ రాష్ట్రాన్ని సాధించారు. జూన్ 2 అంటే ఒక హాలిడే కాదు. మీకు వివక్ష లేకుండా, మీ యాస ను మీరు మాట్లాడుకునేలా చేసిన రోజు. మీరు సెకండ్ గ్రేడ్ పౌరులు కాదని, ఎంతో స్వేచ్ఛగా ఉండే అవకాశం వచ్చిన రోజు. అందుకే మన చరిత్రను కచ్చితంగా ఇప్పటి






పిల్లలంతా కూడా తెలుసుకోవాలి. ఆగస్ట్ 15 న ఎంతో గొప్పగా వేడుకలు జరుపుకుంటామో...జూన్ 2 ను కూడా అంతే గొప్పగా సెలబ్రేట్ చేసుకోవాలి. జూన్ 2 వేడుకల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేస్తాడని భావించాం. కానీ ఆ అంశాన్ని ఆయన మాట్లాడలేదు. కేకే కమిటీ విధివిధానాలను కూడా చెప్పకపోవటం దుర్మార్గం, శోచనీయం. ఈ ప్రభుత్వం ఇవ్వాళ స్పష్టమైన ప్రకటన చేయకపోతే పెద్ద ఎత్తున భూపోరాటం చేస్తామని నిన్నటి రోజునే చెప్పాం. జులై 2 న ఉప్పల్ భగాయత్ లో అతి పెద్ద భూపోరాటం చేయనున్నాం. ఈ కార్యక్రమానికి పార్టీలతో సంబంధం లేదు. అందరూ పాల్గొనాలని కోరుతున్నా. మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, న్యాయవాదులు, పత్రిక మిత్రులు సహా ఊరికి ఒక్కరైనా సద్ది కట్టుకోని రావాలి. మరొక మిలియన్ మార్చ్ ను గుర్తు చేసే విధంగా ఈ ఉద్యమాన్ని చేద్దాం. అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులను అమరవీరులను ఆదుకోని గౌరవించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చాక అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి ఇస్తాం. ఉద్యమకారులను తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తాం.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**(నారాయణఖేడ్ నేషనలిస్ట్ వాయిస్ జూన్ 2 )**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మరియు బీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి తెలంగాణ కోసం పోరాడి సాధించిన స్వరాష్ట్ర ఆత్మగౌరవాన్ని గుర్తు చేస్తూ, తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రాూజూ చైర్మన్లు, నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు, అభిమానులు మరియు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పార్టీపై ప్రజల ఆదరణ ఏమాత్రం తగ్గలేదని ఈ భారీ హాజరు మరో సారి నిరూపించింది.నారాయణఖేడ్ నియోజకవర్గంలో భూపాల్ రెడ్డి గారి నాయకత్వానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన రాజకీయవర్గాల్లోచర్చనీయాంశంగా మారింది.ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడు కార్యకర్తల మనసుల్లో నమ్మకానికి ప్రతీకనారాయణఖేడ్ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మహారెడ్డి భూపాల్ రెడ్డి



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షురాలు ఉరుకొండ అపర్ణ**

**గోదావరిఖని జూన్ 02 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో త్రివర్ణ బతాకాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఉరవకొండ అపర్ణ ఆవిష్కరించారు అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పార్టీ నాయకులు ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ వందలాదిమంది ప్రాణ బలిదానం, లక్షలాది మంది ప్రజలు ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళా సాకారం అయిందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన అమరవీరుల కుటుంబాలకు సరైన న్యాయం చేయలేక పోయిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలకు పెన్షన్ తో పాటు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని అన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రజల పరిస్థితి పెనం మీద కెళ్ళి పొయ్యిలో పడ్డట్టుగా మారిందని త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడుతారని అన్నారు. సీనియర్ నాయకుడు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకురాలు సుష్మా స్వరాజ్ గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు విసిగిపోయారని అమలు కాని వాగ్దానాలను ఇచ్చిన ప్రభుత్వం కు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ అపర్ణ, క్యాతం వెంకటరమణ, సులువ లక్ష్మీ నరసయ్య లతోపాటు కోడూరి రమేష్, సిరి శెట్టి మల్లేష్ గౌడ్, అందే రాజ్ కుమార్ ఆచారి, కొమ్మల స్వామి, గజ్జల భాస్కర్, పులి కృష్ణ వర్ధన్ రెడ్డి, బుంగ మహేష్, రాధారపు కనకయ్య, కుమ్మరి మల్లేష్, మార్క మొగిలి, రామగిరి నరేష్, ఆకుల శ్రీనివాస్, అశోక్, రాము తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ లో స్వంత కార్యక్రమంలా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ..!

**మాజీ కౌన్సిలర్లు, ఇతర పార్టీలకు, పత్రికా విలేకరులకు సమాచార ఇవ్వకుండా జరుపుకున్న జెండా పండుగ!**

**ప్రజల సొమ్ముతో స్వంత జల్సాలు చేసిసుకోవద్దు!**

**సంబంధిత అధికారులకు హెచ్చరిక జారీ చేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక!**

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జూన్ 2**




వనపర్తి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 న ప్రజలందరితో జరుపుకోవాల్సిన అవసరం ఉన్న తరుణంలో ప్రభుత్వ కార్యాలయాలలో దానికి సంబంధించిన నాయకులను ప్రజాప్రతినిదులను, పార్టీలను భాగం చేయాల్సి ఉంటుంది అలా కాకుండా మున్సిపాలిటీలో కొందరు చెప్పిన విధంగా అధికారులు నడుచుకోవడంతో ప్రతి సంవత్సరం జరిగే ఇలాంటి జెండా పండుగలకు మాజీ కౌన్సిలర్లను కొందరు ప్రజాప్రతినిధులను కావాలనే దూరం చేస్తున్నారని, వారు వస్తే తమ అవినీతి బయటపడుతుందనే వాదన ఈ సంఘటనతో రుజువయ్యింది. ఇక్కడ చైర్మన్ కి, కొందరు కౌన్సిలర్లకు ఎలాంటి విషయాలు తెలియజేయకుండా వారిని బలి చేస్తున్నారని కొందరు కౌన్సిలర్ల వాదన తో రుజువు అవుతుంది. దీనిపై ఈరోజు కొన్ని పార్టీల ముఖ్యులు మాజీ కౌన్సిలర్లు మా దృష్టికి తీసుకు వచ్చిన ఈ విషయంపై స్పందిస్తూ మున్సిపల్ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిచో జరిగే పరిణామాలకు ( పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం ) తామే బాధ్యులు కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు పార్టీలకు సంబంధాలు లేవని అవి ఉంటే సొంత పార్టీ కార్యాలయంలో చేసుకోవాలని ప్రజలకు ఇవన్నీ సరిపోవని అఖిలపక్ష ఐక్యవేదిక హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డా" సతీష్ యాదవ్ మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు వనపర్తి జిల్లా

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు

## - ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02,నేషనలిస్ట్ వాయిస్ :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేసుకుని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందిస్తూ, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుక సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతూ, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

# కొప్పునూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ చిన్నంబావి జూన్ 2**



దశాబ్దాల సుదీర్ఘ పోరాటం నెరవేరిన వేళ.....ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా ఫలించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ..చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జండా ఆవిష్కరణ అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ.గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ చిన్న బిచ్చన్న ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు... మరియు కొప్పునూరు గ్రామ ప్రజలకు... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ" శుభాకాంక్షలు.. తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొప్పునూరు గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, బంకిమిది రమణారెడ్డి వార్డు మెంబర్లు తగరం శ్రీనివాస్.రేణుక.నిర్మల చాముండేశ్వరి కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మేడిపల్లి విష్ణువర్ధన్ రెడ్డి. కాంతారెడ్డి వడ్డెమాన్ విష్ణు విజయ్ తగరం కురుమయ్య గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్స్ , అంగన్వాడీ టీచర్లు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారుబి

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, జూన్ 2 :-**

ఆర్మూర్ బి అర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్ ఆధ్వర్యంలో పట్టణములోని అంబేద్కర్ చౌరస్తా లో గల బిఆర్ఎస్ పార్టీ గద్దె వద్ద తెలంగాణ ఆవిర్బవ దినోత్సవశీ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పూజ నరేందర్ మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల సుదీర్ఘ పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ అధికారికంగా ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు గుంజల పృద్వి రాజ్, దినేష్ సీనియర్ నాయకులు పోల సుధాకర్, సుంకరి రవి, ప్రవీణ్, కళ్యాణ్, బోడమిడి నర్సయ్య, జిజి రామ్, ఈగ గంగాధర్, నచ్చు చిన్న రెడ్డి, ఇందూర్ విజయ్, ఆటో లింబాద్రి, సాగర్, ఎంజే రాము, పార్టీ ఆర్మూర్ మండలం అధ్యక్షులు అగ్గు క్రాంతి, బి.అర్.ఎస్.పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జన్నే పల్లి రంజిత్, ముస్లిం నాయకులు తైసీమ్, రహమద్ భాయ్, అంజాద్, మాలిక్ బాబా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి

## --సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్

**సిపిఐ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు**

**కాల్వ శ్రీరాంపూర్, జూన్ 02, నేషనలిస్ట్ వాయిస్ :**

పాలక ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ లు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, సిపిఐ జెండాను జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ లు ఎగురవేశారు. అనంతరం తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పన్నెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన పార్టీలను, సంఘాలను ఉద్యమకారులను గుర్తించాలన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని, ఉద్యమ కాలంలో తెలంగాణ కోసం అమరులైన ఉద్యమ కారుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. గత పదేళ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల కోసం కమిటీ వేయడం సంతోషకరమని, కమిటీలతో కాలయాపన చేయకుండా ఉద్యమ కారులకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, ఎదునూరి వెంకటరాజం, మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, బాషబోయిన సంతోష్, నాయకులు మాలోత్ శంకర్ నాయక్, కొట్టే వెంకటేష్, గుంటి రాజేందర్, పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, పూజారి నరేందర్, మాలోత్ మంగ తదితర అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగల ఫలితంగా సాధించుకున్నదే.. తెలంగాణ రాష్ట్రం..

**జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**(సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ మార్చి 2 )**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు తేది: 02.06.2026 నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉదయం 07:20 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకతూ 13 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి, యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ది నా భాద్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్దికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, పొక్సో అత్యాచార కేసుల గురించి జిల్లా ప్రజలను కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐ. టి. సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్.ఐ.లు సురేష్, డానియెల్, శ్రీనివాస్ రావ్, డి.పి.ఓ సూపర్డెంట్ మోహనప్ప, అశోక్, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656